


# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం 21 డిసెంబర్ 2025


## రోడ్డు ప్రమాదాల నివారణ కోసం

# ప్రత్యేక చర్యలు

### జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రవాణా శాఖ మంత్రి.



**సంగారెడ్డి మేజ న్యూస్ ప్రతినిధి....**

రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణకు, ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.శనివారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రవాణా శాఖ కార్యదర్శి ఇల్లంబర్తి, ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి, లా అండ్ ఆర్డర్ డిజి మహేష్ భగవత్ లతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా వచ్చే నెలలో జరగనున్న జాతీయ రహదారి భద్రతా - 2026, మాసోత్సవాలపై సమీక్ష నిర్వహించారు. ఆయా జిల్లాలలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణ కోసం చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్లతో మంత్రి సమీక్షించారు. రోడ్డు భద్రత వారోత్సవాలపై అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పించాలని రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు



మిగతా 2 లో..

## రాజకీయాల్లో అబద్ధాలు ఆడటంలో రేవంత్ రెడ్డికి నోబెల్ ప్రైజ్ ఇవ్వాలి

### మాజీ మంత్రి హరీష్ రావు



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీ కేసులు, డబ్బు, గుండాయిజం ప్రయోగించినా బీఆర్ఎస్ 40 శాతం 4 వేలకు పైగా సర్పంచ్ స్థానాలను గెలుచుకుని తన సత్తా చాటింది.లిరైతులు ఎరువుల కోసం గోసపడుతుంటే రేవంత్ రెడ్డి యాప్‌లు, మ్యాప్‌ల పేరుతో డ్రామాలు ఆడుతున్నారు అని

మాజీ మంత్రి హరీష్ రావు అన్నారుసీఎం, ఎమ్మెల్యేలకు లేని చెక్ పవర్ ఒక్క గ్రామ సర్పంచ్‌కే ఉంది. ధైర్యంగా పనిచేయండి.ప్రజలకు ఇచ్చిన హామీలు ఎగ్గొట్టి మనుమడి సోకుల కోసం 100 కోట్లతో ఫుట్‌బాల్ మ్యాచ్‌లు ఆడిస్తారా..ఓడిపోతామనే భయంతోనే రేవంత్ రెడ్డి కోపరేటివ్ ఎన్నికలు పెట్టడం లేదు.రేవంత్ రెడ్డి రేసింగ్ సీఎం కాదు, ఢిల్లీకి హైదరాబాద్‌కు చక్కర్లు కొట్టే ఫ్లయింగ్ సీఎం.రెండేళ్లలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. సర్పంచ్‌ల ఐదేళ్ల పదవీకాలంలో మిగిలిన మూడేళ్లు కేసీఆర్ ప్రభుత్వంలోనే ఉంటారు. మీ పనుల బాధ్యత నాది.

సంగారెడ్డి నియోజకవర్గంలో గెలిచిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్ల సన్మాన

మిగతా 2 లో..

# మహిళా సంఘాలు బలోపేతం కావాలి

### జిల్లా కలెక్టర్...... హైమావతి



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

మహిళ సంఘాలు బలోపేతం కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని, ప్రతి మహిళా సంఘం ఆదాయ మార్గాలు పెంచుకునేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి శనివారం రోజున సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పైన డిపిఎం , ఏపీఎం , సీసీ అధికారులతో సెర్ప్ కార్యకలాపాల పైన నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం బ్యాంకు లింకేజీ రుణాల లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు.జిల్లాలో శ్రీనిధి రుణాల రికవరీ పై ఏపీఎంలు, సీసీలు ఉదాసీనత వైఖరిని విడనాడి రికవరీపై ప్రధానంగా దృష్టి సారించి బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి రుణాల రికవరి వసూలు 100%

మిగతా 2 లో..

# మహిళలు ఆర్థిక పురోగతి సాధించాలి

### జిల్లా కలెక్టర్...... హైమావతి

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

మహిళలు వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ మెలకువలను నేర్చుకొని ఆర్థిక పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అన్నారు.వ్యవసాయ మార్కెటింగ్ రంగంలో స్వయం సహాయక మహిళా సంఘాలను ప్రోత్సహించడం మరియు అడ్వాన్స్ టెక్నాలజీ పరిశీలన కోసం నాబార్డు వారి ఆర్థిక సహకారంతో సొసైటీ ఫర్ కమ్యూనిటీ ఆర్గనైజేషన్ అండ్ పీపుల్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వారు జిల్లాలోని జిల్లా సమాఖ్య, మరియు మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు మొత్తం 25



మిగతా 2 లో..

# రాజకీయాల్లో అబద్ధాలు ఆడటంలో రేవంత్ రెడ్డికి నోబెల్ ప్రైజ్ ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి..)

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు.. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని డబ్బులు పంచినా, గుండాయిజం చేసినా అద్భుతంగా ఎదిరించి గెలిచిన సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్లకు హృదయపూర్వక శు భాకాంక్షలు..

ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీ సత్తాను చాటాయి.. కారు జోరు కాంగ్రెస్ బేజారు..ఎప్పుడైనా లోకల్ బాడీ ఎన్నికల్లో అధికార పార్టీ 90% గెలిస్తే పది పైసలు ప్రతిపక్ష పార్టీలు గెలుస్తాయి..కానీ బీఆర్ఎస్ 40 శాతం అంటే 4వేలకు పైగా సర్పంచ్ స్థానాలను గెలిచింది. సంగారెడ్డిలో 34 సర్పంచులు గెలిస్తే అందులో 27 గెలిచామని రేవంత్ రెడ్డి చెప్తున్నాడు. బీఆర్ఎస్ తరపున గెలిచిన సర్పంచులను కూడా కాంగ్రెస్ ఖాతాలో వేసుకున్నారు రేవంత్ రెడ్డి. రాజకీయాల్లో అబద్దాలు ఆడడంలో నోబెల్ ప్రైజ్ ఇస్తే అది రేవంత్ రెడ్డికే ఇవ్వాలి. కాంగ్రెస్ పార్టీ 50 శాతంలోపే సర్పంచులు గెలిస్తే 66% గెలిచామని రేవంత్ రెడ్డి బుకాయిస్తున్నాడు. వచ్చే ఎన్నికల్లో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. కాంగ్రెస్ 10, 12 స్థానాలకు మించి గెలవదు.ప్రజలందరూ మళ్ళీ కేసీఆర్ కావాలని ఎదురుచూస్తున్నారు. రేవంత్ రెడ్డి ముఖానికి ఎరువులు ఇచ్చే తెలివి లేదు. పంట పండాలంటే నీళ్లు కావాలి. కరెంటు కావాలి. ఎరువులు కావాలి. రేవంత్ రెడ్డి ఏమంటున్నాడు అప్పులు లు కావాలి మ్యాపులు కావాలి అంటున్నాడు. ఎరువు బస్తాలు కావాలంటే యాప్ లో కొట్టండి అంటున్నాడు. రేవంత్ రెడ్డి.. ఎప్పుడైనా నీ మొఖానికి వ్యవసాయం చేసావా? రైతుల కష్టం మీకు తెలుసా? కేసీఆర్ గారి హయాంలో కరెంటు ఫుల్లు. నీళ్లు ఫుల్లు. ఎరువులు ఫుల్లు.రేవంత్ రెడ్డి వచ్చినంక రెండుసార్లు రైతుబంధు ఎగ్గొట్టిండు, కరెంటు 14 గంటలు కూడా వస్తలేదు, ఎరువుల కోసం లైన్ లో నిలబడి నిలబడి గోసపడుతున్నారు.

కేసీఆర్ ఉన్నప్పుడు ఎరువుల లారీలను ఊర్లకే పంపి రైతులకు అందించాడు. రేవంత్ రెడ్డి వచ్చినంక ఎరువుల కోసం గంటల తరబడి లైన్ లో నిలబడాల్సిన దుస్థితి. ఇప్పుడు కొత్తగా యాప్ లో బుక్ చేసుకోవాలి అంటున్నాడు.యాసంగి బోనస్ ఎగ్గొట్టిండు. రెండు పంటల రైతుబంధు ఎగ్గొట్టిండు. రుణమాఫీ సగం మందికి కూడా చేయలేదు. మున్సిపాలిటీల టైం అయిపోయి సంవత్సరం అవుతున్నా ఎన్నికలు పెట్టట్లేదు.జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ఎందుకు పెట్టట్లేదు రేవంత్ రెడ్డి?రేవంత్ రెడ్డికి ఓడిపోతాననే భయం పట్టుకుంది. కోపరేటివ్ ఎలక్షన్ పెట్టమంటే కూడా కాంగ్రెస్ నాయకులను నామినేట్ చేసుకుందామని జీవో ఇచ్చిండు. రేవంత్ రెడ్డి నీకు ధైర్యం ఉంటే, నువ్వు రైతులకు మేలు చేసెటోడివే అయితే కోపరేటివ్ ఎన్నికలు పెట్టు. ఎందుకు నామినేట్ చేస్తున్నావ్. నువ్వు ఎరువులు ఇయ్యలేదు. నువ్వు రుణమాఫీ చేయలేదు. రైతుబంధు ఎగ్గొట్టినవ్. బోనస్ డబ్బులు ఇయ్యలేదు. పంటల బీమా చేయలేదు కనుక ఎలక్షన్ పెట్టట్లేదు. మనం కూడా ప్రజల్లోకి పోదాం. ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు..15వ ఆర్థిక సంఘం డబ్బులు 85% ఢిల్లీ నుంచి గల్లికే వస్తాయి.రేవంత్ రెడ్డి, మంత్రులు ఆపలేరు. ఎమ్మెల్యే ఆపలేడు. డైరెక్ట్ సర్పంచుల ఎకౌంట్లో పడతాయి. సర్పంచ్ ఎంత పవర్ఫుల్ అంటే ఎమ్మెల్యేకి చెక్ పవర్ లేదు. మంత్రికి చెక్ పవర్ లేదు. ముఖ్యమంత్రికి చెక్ పవర్ లేదు. కానీ గ్రామ సర్పంచ్కు చెక్ పవరుంది.ధైర్యంగా పని చేయండి. త్వరలో గెలిచిన సర్పంచ్లకు శిక్షణ కార్యక్రమాలు పెడతాం. సర్పంచ్ విధివిధానాలు, బాధ్యతలపై ట్రైనింగ్ ప్రోగ్రామ్ పెడదాం. ఏమున్నా రెండేళ్లే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటది. మీరు ఐదేళ్ల కోసం సర్పంచ్ గా గెలిచారు. మీ పదవీకాలంలో మల్ల మూడేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ఉంటారు. మీరు ప్రజలకు ఇచ్చినపనులు వీలైనంతవరకి చేయండి. బీఆర్ఎస్ ప్రభుత్వం రాంగనే నేను దగ్గరుండి మీ పనులు చేయించే బాధ్యత నాది. ప్రజలకు అందుబాటులో ఉండాలి. తలలో నాలుకలా ఉండాలి. ఓడిపోయిన వారికి భవిష్యత్తు ఉంటది. గెలిచిన వారికి బాధత ఉంటుంది.

ఎదిగిన కొద్దీ ఒదగాలి. ఓపికతో ఉండాలి. నిన్నటి వరకు దండం పెట్టి ఓటు అడిగి గెలువంగానే మారిపోకూడదు. మొన్న రేవంత్ రెడ్డి ఫుట్బాల్ ఆడిండు. రేవంత్ రెడ్డి.. ఆయన మనుమడు సోకు తీర్చుకోవడానికి 100 కోట్లు ఖర్చుపెట్టి ఫుట్బాల్ ఆడిండు. సింగరేణి కార్మికుల 10 కోట్ల డబ్బును ఫుట్బాల్ మ్యాచ్ కి పెట్టిండు. గవర్నమెంట్ ఖజానా నుంచి ఐదు కోట్లతో ఫుట్బాల్ గ్రౌండ్ కట్టుకున్నాడు సొంతంగా. నీ సొంత డబ్బుతో కట్టుకో రేవంత్ రెడ్డి. ప్రభుత్వ సొమ్ముతో జల్సాలు చేయడం కాదు. సింగరేణి సీఎస్సార్ డబ్బులతో కేసీఆర్ స్కూళ్లు కట్టించిండు. రోడ్లు ఏపించిండు. మెడికల్ కాలేజీలు పెట్టించిండు. కొత్త జిల్లాలు చేయాలి. కొత్త మెడికల్ కాలేజీ చేయాలి. మండల కేంద్రానికి రోడ్లు వేయాలని కేసీఆర్ పని చేసిండు. రేవంత్ రెడ్డి ఏమో అందాల పోటీలు పెట్టాలి. ఫుట్బాల్ మ్యాచ్ ఆడాలి. గ్లోబల్ సమ్మిట్ పేరుతో సోకులు చేయాలి. ఢిల్లీకి హైదరాబాద్ కి చక్కర్లు కొట్టాలి. కేసీఆర్ ప్రతిక్షణం నా తెలంగాణ ఎట్ల పైకి రావాలని తపనపడ్డాడు. అందాల పోటీలతో, ఫుట్బాల్ పోటీలతో మనకేమైనా వచ్చిందా?ఊర్లలో వీధి దీపాలు పోతే చేయడానికి డబ్బులు లేవు. కేసీఆర్ గెలిచిన వెంటనే 200 ఉన్న పెన్షన్ ని 2000 చేసిండు. 4000 ఇస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి ఉన్న 2000 కూడా సక్కగా ఇస్తలేడు.రేవంత్ రెడ్డి రేసింగ్ సీఎం కాదు ఫ్లయింగ్ సీఎం. యూరియా కూడా సరఫరా చేయలేని చేతగాని దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం.

## రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

నివారించడానికి రోడ్ సేఫ్టీ మాసంలో విద్యార్థులను , ఉద్యోగులను, వివిధ సంస్థలను భాగస్వామ్యం చేసేలా వారికి అవగాహన సదస్సు లు తదితర అంశాల పై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ .జిల్లాలో రెండు జాతీయ రహదారులైన 65, 161 జాతీయ రహదారి లలో ప్రమాదాల నివారణ కోసం అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా నేషనల్ హైవే%-%65పై రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రమాదాల నివారణ కోసం పనులు జరుగుచున్న చోట రేడియం స్టిక్కర్లు, ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది జిల్లాలో ప్రమాదాలు సంఖ్య తగ్గింతున్నారు. జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు అర్ధరాత్రి తర్వాత తెల్లవారుజామున జరుగుతున్నాయని వాటి నివారణ కోసం రాత్రిపూట పోలీసు గస్తీ ఏర్పాటు చేసి వాహనాల తనిఖీ నిర్వహించడం, డ్రైవర్లకు ఆల్కహాల్ పరీక్షలు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రఘునందన్ రావు, ఆర్ అండ్ బి ఈఈ రాంబాబు , టీజీఎస్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి విజయ్ భాస్కర్, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ సంక్షేమ అధికారి విశాలాక్షి, డిటిఓ, అరుణ, బీసీ వెల్ఫేర్ సంక్షేమ అధికారి జగదీష్, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ రామాచారి, ఆర్టిఏ మెంబర్ షేక్ తాహీర్ భాష, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలు బలోపేతం కావాలి

(మొదటి పేజీ తరువాయి..)

చేయాలని, జిల్లాలో శ్రీనిధి రుణాల రికవరీలో అలసత్వం చేయకుండా నెలాఖరులోగా రికవరీ పూర్తి చేయాలని ఆదేశించారు.సెర్ప్ కార్యకలాపాలలో జిల్లాను మొదటి వరసలో నిలిపేందుకు అధికారులు పని చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్య, అదనపు డిఆర్డిఓ సుధీర్, శ్రీనిధి రీజనల్ మేనేజర్ మోహన్ రెడ్డి, డిపిఎం లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక పురోగతి సాధించాలి

(మొదటి పేజీ తరువాయి..)

మందిని మహారాష్ట్ర రాష్ట్రంలోనీ నాసిక్ లో గల సయ్యాద్రి ఫామ్స్ లను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు 3 రోజుల టూరు తో పర్యటించనున్న బృందం వాహనాన్ని శనివారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళ సమాఖ్య సభ్యులకు ఇదొక సువర్ణ అవకాశం అని నాసిక్ లో గల సయ్యాద్రి ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ వారు రైతు ఉత్పత్తిదారుల సమైక్య ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ చేసి ఆర్థికంగా ఎలా విజయం సాధించారో ఈ క్షేత్రస్థాయి పర్యటన ద్వారా ప్రతి విషయాన్నీ క్షుప్తంగా నేర్చుకోవాలని తెలిపారు. ఆర్థికంగా ఎదగడం కోసం ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ఎల్డీఎం హరిబాబు, అదనపు డిఆర్డిఓ సుధీర్ బాబు, డిపిఎం వాసుదేవ్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు చిన్నారులకు టీకాలు..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని నందిగామ అంగన్వాడి కేంద్రంలో శనివారం గర్భిణీ స్త్రీలకు,పుట్టిన 5 ఏళ్ల లోపు గల పిల్లలకు టీకాలు వేయడం జరుగుతుందని హెల్త్ సూపర్వైజర్ ఉజ్వల రాణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో గర్భిణీ స్త్రీలకు పుట్టిన పిల్లలకు ప్రతి శనివారం టీకాలు వేస్తున్నామని చిన్నారులను బరువు గర్భిణీ స్త్రీలకు కావలసిన మందులను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలుసలోని,అంజలి, అంగన్వాడీ టీచర్ రామలక్ష్మి, గౌరీ,గర్భిణీ స్త్రీలకు తదితరులు ఉన్నారు.



## ఉన్నత పాఠశాల లో తల్లిదండ్రుల సమావేశం

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండలం రాంపూర్ ఉన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశంలో భాగంగా పోషక ఆహారోత్సవం నిర్వహించినట్లు పాఠశాల హెచ్ఎం పద్మా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ పౌష్టిక ఆహారం విద్యార్థుల ఎదుగుదలకు దోహదం చేస్తుంది అని, మనం ప్రతిరోజు తినే ఆహారంలో కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, క్రొవ్వులు, విటమిన్లు, ఖనిజలవణాలు ఉండే విధంగా చూసుకోవాలని తెలియజేశారు. ఇందులో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులు నువ్వుల లడ్డూలు,పల్లి పట్టీలు, బెల్లం అన్నం, చపాతీలు, వెజ్ బిర్యానీ, ఆలూ చిప్స్, సేమియా, పులిహోర, పకోడీలు, మిర్చీలు, అరటి చిప్స్, రవ్వ లడ్డూలు, సిరా, రకరాల పాయసం లు, ఉప్మా మొదలగు ఆహార పదార్థాలను తెచ్చి విద్యార్థులకు వడ్డించారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులతో పాటు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పొన్నబోయిన ప్రవీణ్, ఉపసర్పంచ్ ఎల్ల అనిల్, వార్డు సభ్యులు మెహరూన్,శిరీష, సయ్యద్,సతీష్,రాములు పంచాయతీ సెక్రటరీ చంద్రహాస్ తదితరులు పాల్గొన్నారు

## సిఎంఆర్ఎఫ్ పథకం పేదల పాలిటివరం:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్ .......**

గ్రామానికి చెందిన వర్గాల సత్యనారాయణ అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందిన సందర్భంలో వారికి నరసాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో శనివారం 58,500 చెక్కును కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగలగరి మల్లేశం గౌడ్ కొల్చారం గ్రామ సర్పంచ్ దేవన గారి శేఖర్ చేతులమీదుగా కొల్చారం గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం అందించడం జరిగింది.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ నాకు అందించిన సీఎంఆర్ఎఫ్ చెక్ ద్వారా నాకు ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా వారు రావుల రాజిరెడ్డి కి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో కొల్చారం గ్రామ కమిటీ అధ్యక్షులు ఆశల గారి శ్రీశైలం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి డాక్టర్ బాల్రాజ్ కలీం సలీం ఆయుబ్ అఖ్యాంశాం పెద్ది శ్రీనివాస్ నూతనంగా ఎన్నికైన వాట్స్ సభ్యులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ముగిశాయి.. అందరూ కలిసి మెలిసి ఉండండి..

## ఎన్నికలు వస్తుంటాయి.. పోతుంటాయి..మనస్పర్థాలు పెట్టుకోవద్దు

## ప్రజలకు హద్నూర్ పోలీసుల సూచన




**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గ్రామ పంచాయతీలలో ఎలాంటి గొడవలు లేకుండా, మనస్థర్థాలు పెటకటోకుండా గెలుపోటములను సమానంగా పంచుకోవాలని మండలంలోని రాజకీయ నాయకులకు, ప్రజలకు శనివారం ఒక ప్రకటనలో హద్నూర్ పోలీసులు చూసిస్తున్నారు. ఈ సందర్భంగా హద్నూర్ ఎస్ఐ సుజిత్ మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడైన వస్తుంటాయి.. పోతుంటాయి.. ఎలక్షన్ ఉన్నప్పుడే మాత్రం వేరుగా వేరుగా ఉండొచ్చు.. కాని ఎన్నికలు ముగిసిన తరువాత అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉండాలని సూచించారు. ఈ రోజు నీవు గెలిస్తే.. రేపు నాది అన్నట్లుగా ముందుకు సాగాలి తప్ప.. ఎలక్షన్ సమయంలో ఆ మాటలు అన్నవ్.. ఈ మాటలు అన్నవ్ అని మనస్సులో పెట్టుకొని గొడవలు పడుతున్నారని, అందుకు అలాంటి మాటలను వదిలేసి ప్రశాంతంగా కుటుంబ సభ్యులతో ఉండాలన్నారు. చిన్న చిన్న వాటికి గొడవలు చేసుకొని ఒకరిపై ఒకరు కేసులు పట్టుకొని కోర్టుల చుట్టూ తిరగడం తమతమ సమయాన్ని వృదా చేసుకోకుండా ఊర్లలో పిల్లుకొని వరసలను బట్టి కలిసి మెలిసి ఉండాలని హద్నూర్ పోలీసులు సూచనలు చేస్తున్నారు. ఈ విషయాన్ని గమనించి అందరూ సంతోషంగా ఉండాలని ఎస్ఐ సుజిత్ కోరుతున్నారు.

# సంగారెడ్డి బీసీ స్టడీ సర్కిల్‌లో ఐల్ట్స్ ఉచిత శిక్షణ

**సంగారెడ్డిమేజర్ న్యూస్.**

బ్యాక్వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఉన్న టీజీ బీసీ స్టడీ సర్కిల్, సంగారెడ్డి లో విదేశీ విద్యకు అవసరమైన ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ఓరియంటేషన్ క్లాసులు మరియు IELTS ఉచిత శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమం మొత్తం 40 గంటల పాటు (ఒక వారం) ఆఫ్‌లైన్ విధానంలో నిర్వహించనున్నారు. మొదటి రోజు ఓరియంటేషన్ క్లాస్, అనంతరం వారం రోజుల పాటు లిస్టెనింగ్, రీడింగ్, రైటింగ్, స్పీకింగ్ అంశాలపై ప్రత్యేక శిక్షణ అందిస్తారు. శిక్షణ పూర్తైన తర్వాత విద్యార్థులకు ఆన్లైన్ పరీక్షలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులతో పాటు డిగ్రీ లేదా బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు కూడా అర్హులు. సంగారెడ్డి మరియు మెదక్ జిల్లాలకు చెందిన బీసీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.ఆన్లైన్ దరఖాస్తులు డిసెంబర్ 1 నుంచి 21, 2025 వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు www.tgbcstudycircle.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా లేదా https://studycircle.cgg.gov.in/ForwardingAction.do?statusRbce డైరెక్ట్ లింక్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ శిక్షణ ద్వారా విదేశీ విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్య, అంతర్జాతీయ స్కాలర్‌షిప్‌లు, అలాగే ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్ వంటి దేశాలలో చదువు, ఉద్యోగ అవకాశాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. మరిన్ని వివరాలకు 08455-277015 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

# విజన్ స్కూల్ లో ఘనంగా కిసాన్ దివస్ వేడుకలు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**







సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని విజన్ స్కూల్ లో కిసాన్ దివస్ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి, రైతుల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు .పాఠశాల ఆవరణలో విద్యార్థులు పలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు రైతుల ప్రాధాన్యతను గుర్తుచేసుకుంటూ, రైతుల జీవనశైలి, కష్టాలు, దేశ ఆర్థిక వ్యవస్థలో వారి పాత్ర గురించి అవగాహన కల్పించారు.విద్యార్థులు రైతుల జీవన విధానం, వ్యవసాయం దేశాభివృద్ధిలో పోషిస్తున్న కీలక పాత్రపై ప్రసంగాలు చేశారు. అలాగే రైతుల కష్టాలను ప్రతిబింబించే నాటికలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు కూన వేణు గోపాలకృష్ణ , ఇష్టా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డా. రవికిరణ్ రెడ్డి హాజరయ్యారు. విజన్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు షేక్ ఇబ్రహీం , ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థినీలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్య అతిథులు కూన వేణు, రవి కిరణ్ రెడ్డి రైతుల త్యాగం, కృషి గురించి విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులను రైతుల ప్రాముఖ్యత గురించి అవగాహన కలిగించే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ ఇబ్రహీం మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నెముక అని, వ్యవసాయం లేకుండా మన జీవితం ఊహించలేమని అన్నారు. రైతుల శ్రమను గౌరవించడం మనందరి బాధ్యత అని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు నాటిన వివిధ రకాల మొక్కలతో పాఠశాల పరిసరాలు హరితవనంతో నిండా సుందరంగా మారాయి.

## ఉచిత వైద్య శిబిరం



**పుల్కల్ మేజర్ న్యూస్.**

మంచితనానికి మారు పేరుగా, కల్మషం ఎరుగని స్వచ్ఛమైన మనస్సుతో అప్యాయత-అనురాగాలతో ఎల్లప్పుడూ ఎదుటివారి ముఖాల్లో చిరునవ్వులు పూయిస్తూ అందరి హృదయాల్లో నిలిచిన పోలీస్ సంగప్ప పటేల్ భౌతికంగా మమ్మల్ని విడిచిపోయి ఏడాది గడిచినా, ఆయన మధుర స్మృతులు మా మనస్సుల్లో సదా పదిలంగా నిలిచివుంటాయని కుటుంబ సభ్యులు తెలిపారు.ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా పు ల్కల్ మండలం పెద్దరెడ్డిపేట గ్రామంలో పోలీస్ సతీష్ స్టార్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పలువురు గ్రామస్తులు వైద్య సేవలు పొందారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పరశురాం, డాక్టర్ ఆనంద నాయక్‌తో పాటు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాట ఇచాం.. పనిచేసి చూపిదాం..!

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**



నీ ధర్మమే నీకు దారి చూపిస్తుందని, నీ సత్యమే నీకు సహాయం చేస్తుందని, నీ మౌనమే నీకు మేలు చేస్తుందని, నీ సాధనే నీకు సాధించి చూపుతుందని, రాయిపల్లి (డి) గ్రామ ప్రజలు 5 సంవత్సరాలు సేవ చేసేందుకు అవకాశం కల్పించారని సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి విజయం సాధించిన మరుసటి రోజు నుండే తమ సొంత ఖర్చులతో తమ ఊరు బాగు కోసం హై మాక్స్ లైట్లు ఏర్పాటు చేశారు. గ్రామంలో ఏ సమస్య వచ్చిన తాము దగ్గరుండి పరిష్కారిస్తానని, కలిసి ఉంటే కలదు సుఖం, అందరిలోనూ మనం.. మనంలో అందరు అంకిత భావంతో ఉండి ఐక్యమత్యంతో తమ గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని రాయిపల్లి (డి) గ్రామంలో క్రేన్ సహాయంతో హై మాక్స్ లైట్లను బిగించడం జరిగిందని గ్రామ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి దాస్, విఠల్ రెడ్డి, నిరంజన్, మోహన్, కొనాపురం శ్రీనివాస్ పాటిల్, కల్లు వినేయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

## హద్నూర్ ఎస్ఐ సుజిత్

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

ఈనెల 21న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని శనివారం ఒక ప్రకటనలో హద్నూర్ ఎస్ఐ సజిత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించేందుకు భారత ప్రభుత్వం ఈనెల 21న నిర్వహిస్తున్నందున చిన్న కేసులు, ట్రాఫిక్ చాలన్లు, మైనర్ క్రిమినల్ కేసులు, సివిల్ తగాదాలు వంటి వాటిని మెగా లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. న్యాయస్థానంలో పెండింగ్ లో ఉన్న కేసులను తక్కువ సమయంలో ముగించుకోవచ్చన్నారు. ఇప్పటి వరకు 8 వివిధ కేసులను పరిష్కరించడం జరిగిందని, మిగతా కక్షిదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## శ్రీ రాచణ్ణ స్వామి హుండి లెక్కింపు

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**



శ్రీ రాచణ్ణ స్వామి వారి దేవస్థానం బిడంపేట గ్రామం కోహీర్ మండలం సంగారెడ్డి జిల్లా శనివారంఆలయ హుండీలోని కానుకలు లెక్కింపు చెయడం జరిగింది. ఈ హుండీ 154 రోజుల కానుకలు లెక్కించడం జరుగుతుందని, హుండీ ఆదాయం రూ. 6,47,172లు వచ్చినాయని, దేవాదాయ ధర్మాదాయ శాఖ సంగారెడ్డి జిల్లా ఇన్ స్పెక్టర్ వి. రంగారావు ఆలయ కార్యనిర్వహణాధికారి శివ రుద్రప్ప గ్రామ సర్పంచ్ దయానంద్ పటేల్ అధ్వర్యంలో లెక్కింపు చేశారు. కార్యక్రమం లో మాజీ చైర్మన్ సోమలింగంపాటిల్, రాచన్న, సంజీవు, ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

## ఎంపీ రఘునందన్ రావు ను కలిసి విజ్ఞప్తి చేసిన కాజిపల్లి గ్రామస్తులు



**జిన్నారం మేజర్ న్యూస్:**
గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజీపల్లి గ్రామస్తుల తాగునీటి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలను తీసుకోవాలని ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ గ్రామస్తులతో కలిసి మెదక్ ఎంపీ రఘునందన్ రావును విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు ఎంపీ సానుకూలంగా స్పందిస్తూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొంటూ త్వరలో గ్రామాన్ని సందర్శిస్తానని గ్రామస్తులతో తెలిపారు. అనంతరం ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ మాట్లాడుతూ... కాజిపల్లి సర్వే సంఖ్య 181 లోని జిఎంఆర్ కాలనీ అభివృద్ధికి 65 లక్షల సిఎస్ఆర్ నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. కాగా పైప్ లైన్ కనెక్షన్ కోసం మరో 10 లక్షల రూపాయలు కొరత ఏర్పడిందని దీంతో ఔటర్ రింగ్ రోడ్డు సర్కిల్ సమీపంలో పనులు నిలిచిపోయాయి అన్నారు. కాలనీలో దాదాపు 2,000 మంది పేదలు నివాసం ఉంటున్నట్లు తెలిపారు. ఎంపీ నిధులైన లేదా సి ఎస్ ఆర్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులైన మంజూరు చేసి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. స్థిరమైన నీటి సరఫరా చేసేందుకు కాజీపల్లి, గడ్డపోతారం, అలీనగర్ వావిలాల, మాదారం గ్రామాలలో తాగునీటి సమస్యల పరిష్కారానికి గడ్డపోతారం మున్సిపాలిటీలో పంప్ హౌస్ మంజూరు చేయాలని ఎంపీని అభ్యర్థించారు. వీటి ఏర్పాటుతో అటు గడ్డపోతారం ఇటు జిన్నారం మున్సిపాలిటీలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో కాజిపల్లి మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు , బిజెపి సీనియర్ నాయకులు కొండరాజు, జగన్, సిహెచ్ ఆంజనేయులు, మాజీ వార్డ్ మెంబర్ ఏ.రాము, గ్రామస్తులు సతీష్, చెర్మాని సాయిలు, పాల్గొన్నారు.

# సంక్షేమమే లక్ష్యం... అభివృదే మార్గం



## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చేరు మేజర్ న్యూస్**
ప్రజాపాలనలో అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం అమీన్పూర్ పరిధిలోని పటేల్ గూడ, కిష్టారెడ్డిపేట, సుల్తాన్పూర్ లలో 65 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు, శంకుస్థాపన ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని చిన్న కంజర్ల నుండి అండూర్ వరకు 60 లక్షల రూపాయలతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల మధ్య ఇంటర్ లింక్ రోడ్లు నిర్మిస్తూ.. మెరుగైన రవాణా సౌకర్యాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తున్నామని తెలిపారు. పెరుగుతున్న జనాభా కు నాగునంగా ఏర్పడుతున్న కాలనీలలోనూ మౌలిక వసతులు కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఇటీవల జిహెచ్ఎంసిలో విలీనమైన మున్సిపాలిటీల అభివృద్ధికి సైతం ప్రభుత్వం నుండి పెద్ద ఎత్తున నిధులు కేటాయించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, పంచాయతీరాజ్ డిఇ సురేష్ సీనియర్ నాయకులు నారాయణ రెడ్డి, వెంకట్ రెడ్డి, రామచందర్, ఖదీర్, పిఆర్ డిఈ సురేష్, సత్యనారాయణ, రాజు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్

**రామచంద్రపురం మేజర్ న్యూస్**



డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులలో భాగంగా రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ 14వ బ్లాక్ లో సీసీ రోడ్ అంత అస్తవ్యస్తంగా మారింది అని స్థానికులు చెబుతున్నా సందర్భంగా సుమారు 8.50 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్ పనుల కొరకు నిధులు మంజూరు చేయించి, స్థానికుల సమక్షంలో పనుల శంకుస్థాపన చేసిన రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ .రామచంద్రాపురం డివిజన్ సుందరీకరణ చేస్తూ,మా బస్తీ లో ఉన్న సమస్యలు కూడా పరిష్కారం చేస్తూ అందరికీ ఆదర్శవంతంగా ముందుకు సాగాలని ప్రజలు తెలుపుతూ పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేసి,ఘనంగా సన్మానించారు.అలాగే సోమవారం లోపు మీరు కోరిన కరెంటు స్తంభం కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.వారితో ఏఈ దివ్య,సత్తయ్య,బసప్ప,సిఎం మల్లేష్,బల్ల నర్సింగ్ రావు,చాకలి నర్సింహ,చంద్రకళ,పవన్,బస్తీ వాసులు,పెద్ద ఎత్తున మహిళలు.

# కొడకంచి ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం



**జిన్నారం మేజర్ న్యూస్:**
జిన్నారం మున్సిపల్ పరిధిలోని కోడకంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిన్నారం ఇన్చార్జి ఎంఈఓ విజయ్ కుమార్ శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులను మంచి మార్కులు సాధించేలా తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు సహకరించాలన్నారు. విద్యార్థులు పరీక్షల సమయంలో ఇంటివద్ద చదివేల తల్లిదండ్రుల ప్రోత్సహించాలన్నారు. అనంతరం అప్పుడే 100 శాతం ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కొత్త ఎంఈఓ ను హెచ్ఎం ప్రేమావతి, ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం ప్రేమావతి, ఉపాధ్యాయులు మొగులయ్య, తదితరులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ట్రైనీకలెక్టర్

**, మునిపల్లి మేజర్ న్యూస్ :**




ఎండల కేంద్రమైన మునిపల్లి ఎమ్మార్వో కార్యాలయాన్ని శనివారం నాడు ట్రైనీ కలెక్టర్ ప్రతిభా శేఖర్ సందర్శించి రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని. మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను సమయంలో ఒక నివేదిక మండల ఆర్ ఐ ద్వారా రావాలన్నారు. అలాగే మీకు ఎంపిక చేసిన రెవెన్యూ గ్రామాలకు వెళ్లి రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ సమావేశంలో మునిపల్లి తహసిల్దార్ గంగాభవాని, డిప్యూటీ తసిల్దార్ మర్రి ప్రదీప్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుభాష్, గ్రామ పాలన అధికారులు అంజన్ కుమార్ యాదవ్, చంద్రప్రకాష్, నర్సింలు, శివగౌడ్, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లోకి బాలు రీఎంట్రీ

**కొండాపూర్ మేజర్ న్యూస్**
బోవైయోళ్ల బాల్రాజ్ రాజ్ టెంట్‌కు చెందిన టెంట్ బాలు (బాలు) మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి ఆయనను ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సంతోష్ రెడ్డి, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బుచ్చయ్య, రాములు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, కృష్ణ, గంగయ్య, ప్రేమనందం, జీవ, మాజీ వార్డు మెంబర్ బుచ్చయ్య తదితరులు పాల్గొని టెంట్ బాలు పార్టీలో చేరడాన్ని స్వాగతించారు. టెంట్ బాలు తిరిగి బీఆర్ఎస్‌లో చేరడం ద్వారా స్థానికంగా పార్టీ బలోపేతం అవుతుందని, రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి సమిష్టిగా పనిచేస్తామని నాయకులు పేర్కొన్నారు

# కాలనీలో పారిశుధ్యం అస్తవ్యస్తం... అధికారుల ఉదాసీనత...

**డ్రైనేజ్ లేక ఇల్లముందే పారుతున్న మురుగు...**
**హెచ్ఎండిఏ లే ఔట్లో సౌకర్యాలు కరువు...**
**నిర్మాణం కాకముందే ప్లాట్ల విక్రయాలు...**
**అధికారులకు ఫిర్యాదు చేసిన కాలనీ ప్రజలు...**



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ చక్రపురి కాలనీలోనీ ద్వారకా నగర్ లో నిత్యం మురుగుతో కాలనీ వాసులు ఇబ్బందులకు గురవుతున్నారు.డ్రైనేజీలు రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని శనివారం అధికారులకు ఫిర్యాదు చేశారు. ద్వారకా నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ.. హెచ్ఎండిఏ అనుమతులతో ఉన్న లేఔట్ లో ప్లాట్లు కొనుగోలు చేసిన తర్వాత సమస్యలు ఎదురవుతున్నాయి. కాలనీ నిర్మాణం ఆలస్యం మౌలిక సదుపాయాల లేమితో తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్నాం. చక్రపురి కాలనీలో అనేక భవనాలు వెలుస్తున్న మౌలిక వసతులు మాత్రం కరువయ్యాయని మండిపడ్డారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు కాలనీ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ద్వారకా నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# రెండు కోట్ల 30 లక్షల రూపాయల అభివృద్ధి పనుల శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**జిన్నారం మేజర్ న్యూస్:**

ప్రజా సంక్షేమం,ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.శనివారం జిన్నారం మున్సిపల్ పరిధిలోని రాళ్లకత్వ, రాళ్లకత్వ తాండ, గడ్డపోతారం మున్సిపల్ పరిధిలో రెండు కోట్ల 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన మున్సిపాలిటీలకు ప్రభుత్వం అందించే నిధులతో పాటు ఆయా మున్సిపాలిటీలో పరిధిలోగల పరిశ్రమల సహకారంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు.. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. మున్సిపాలిటీలలో విలీనమైన ప్రతి గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్లు సిహెచ్.తిరుపతి, వెంకటరామయ్య, డీఈలు సురేష్, నరసింహారాజు, మాజీ ప్రజా ప్రతినిధులు ప్రకాష్ చారి, అశోక్ చారి, జానాబాయి, సీఐ ఎం.రవీందర్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఫొటోగ్రాఫర్ నూతన కమిటీ ఎన్నిక..

**దుబ్బాక మేజర్ న్యూస్...**

దుబ్బాక మండలం ఫొటో గ్రాఫర్ గా నూతన కార్యవర్గం ఎన్నిక శనివారం రోజున నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.అధ్యక్షుడు కారంపూరి రమేష్ ఉపాధ్యక్షుడు దాసరి పర్శరాములు క్యాషియర్ రెడ్డబోయిన భాను కార్యదర్శి ఆస రాజేష్ ఫొటోగ్రాఫర్ రా నూతన కార్యవర్గంగా వీరిని నియమించడం జరిగిందన్నారు. అనంతరం నూతన ఎన్నికైన వారిని శాలువాలు కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక మండలం ఫొటో గ్రాఫర్ ల సభ్యులు పాల్గన్నారు.

# ప్రజా బాట ద్వారా విద్యుత్ సమస్యలు పరిష్కారం

**జిన్నారం మేజర్ న్యూస్:**



గ్రేటర్ బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ అధికారులు శనివారం ప్రజాపాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏడిఈ మాధవరావు ఆధ్వర్యంలో అధికారులు సిబ్బంది వార్డులలో పర్యటించి వినియోగదారుల సమస్యలు తెలుసుకున్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరాకు సంబంధించి ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాన్స్ఫార్మర్లను పరిశీలించి లైన్మెన్ లకు తగు సూచనలు సలహాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈ రామకృష్ణారెడ్డి, లైన్మెన్లు, వినియోగదారులు పాల్గొన్నారు.

## జిన్నారం ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన ఎఫ్ఎల్ఎన్ ఇన్స్పెక్షన్ టీం

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను ఇన్స్పెక్షన్ టీం సభ్యులు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా తరగతి గదిలో అమలవుతున్న ఎఫ్ఎల్ఎం బోధన పద్ధతులను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై బోధన నైపుణ్యాలకు సంబంధించిన అంశాలను చర్చించారు. ఫిబ్రవరిలో జరిగే ఎఫ్ఎల్ఎన్ పరీక్షలకు విద్యార్థులను చదవడం, రాయడం అర్థం చేసుకోవడం వంటి సామర్థ్యాలను మెరుగుపరిచేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఇన్స్పెక్షన్ టీం సభ్యులు రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కలకలం...

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్పూర్ మండల పరిధిలోని సూర్య గ్లోబల్ స్కూల్ కు వెళ్లే దారి ముందు చెట్ల పొదల్లో గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యం(20) అతని ఎడమ చేతిపై ప్రియాంక అని డిపి పచ్చబొట్టు వేయించుకున్నాడని పోలీసులు తెలిపారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి ప్రాథమిక వివరాలు సేకరిస్తున్నారు. మరణ కారణాలపై అనుమానస్పద కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అమీన్పూర్ మండలంలో చెట్లపొదల్లో గుట్టలలో మృతదేహాలు లభ్యమవుతున్న ఘటనలు కలకలం రేపుతున్నాయి. గుర్తుతెలియని మృతదేహాలు వెలుగులోకి రావడంతో స్థానికుల్లో భయందోళనలు మొదలవుతున్నవి. ఇప్పటికైనా నిత్యం పెట్రోలింగ్ నిర్వహించాలని వివిధ కాలనీల ప్రజలు వేడుకుంటున్నారు.

# భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా సాయి హై స్కూల్ విద్యార్థులు...

**సాయి హై స్కూల్ లో ఘనంగా సైన్స్ ఫెయిర్...**

**ప్రయోగాలతో నేర్చుకునే విధానానికి సాయి హై స్కూల్ నిదర్శనం...**

**సాయి హైస్కూల్లో విజ్ఞాన ప్రదర్శనకు విశేష స్పందన...**

**విద్యార్థుల చేతుల మీదుగా సైన్స్ ప్రతిమల సందడి...**

**విజ్ఞానానికి రూపం ఇచ్చిన విద్యార్థుల ప్రతిమలు..**





**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మండల పరిధిలోని సాయి హై స్కూల్లో శనివారం ఘనంగా సైన్స్ ఫెయిర్ నిర్వహణ. వివిధ తరగతుల విద్యార్థులు పాల్గొన్న విజ్ఞాన ప్రదర్శన, విద్యార్థులు స్వయంగా రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులు ఆకర్షణగా నిలిచాయి. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో విద్యార్థులు రూపొందించిన నమూనాలు ఆకట్టుకున్నాయి, తల్లిదండ్రులు స్థానికులు భారీగా హాజరయ్యారు. ఉపాధ్యాయుల తల్లిదండ్రుల నుంచి ప్రశంసలు పొందిన విద్యార్థులు. కోనేటి రమేష్ బాబు మాట్లాడుతూ... భౌతిక రసాయన జీవశాస్త్ర అంశాలపై వివిధ ప్రాజెక్టులు, నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, నూతన సాంకేతికత పై ప్రత్యేక నమూనాలు రూపొందించారు. రాణి శంకరమ్మ సేవలు త్యాగాలను ప్రతిబింబించిన నమూనాలు నిర్వహించారు. ఆట బొమ్మలు గ్రామీణ జీవనం, పాత పద్ధతులపై విద్యార్థులు రూపకల్పనలు నిర్వహించారు. సైన్స్ ఫెయిర్ లో చంద్రయాన్ 1 చంద్రయాన్ 2 మిషన్లపై ప్రత్యేక నమూనాలు రూపొందించారు. కాలుష్యంపై రూపొందించిన నమూనాలు అందరిని ఆకట్టుకున్నాయి, భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సంపాదించాలని ఆయన ఆకాంక్షించారు. తల్లిదండ్రులను, గురువులను గౌరవించి ప్రయోజకులు కావాలని ఆయన అన్నారు. ఇలా రకరకాల ప్రతిమలు నిర్వహించిన సాయి హై స్కూల్ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# విద్య అనేది తరగనిది..

**దుబ్బాక మేజర్ న్యూస్...**



విద్య అనేది తరగని ఒక గని లాంటిదని ఇది జ్ఞానాన్ని నైపుణ్యాలను అందిస్తూ వ్యక్తిని సమాజంలో ఉన్నత స్థానంలో నిలబెడుతుందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం రోజున దుబ్బాక మిరుదొడ్డి లోని బీసీ సంక్షేమ బాలికల కళాశాల మిర్దొడ్డి బాలుర వసతి గృహాల్లో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మణికంఠ గ్యాస్ ఏజెన్సీ శ్రీ బాలాజీ ఆలయం తదితర దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని 165 మంది బాలికలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో మెరుగైన విద్యతో పాటు అన్ని రకాల మౌలిక వసతులను అందిస్తున్నారని విద్యార్థులు వాటిని చక్కగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయవద్దని ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రుల యొక్క లక్ష్యాలను నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంకటయ్య తో పాటు బీసీ సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ ఇంద్రాణి జిల్లా బిసి సంక్షేమ అభివృద్ధి అధికారి సయ్యద్ రఫీక్, మణికంఠ గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ చింత మణికంఠ బాలాజీ ట్రస్ట్ సభ్యులు చింతరాజు, బీసీ సంక్షేమ అదనపు వసతి గృహ అధికారులు మనోజ్ సుశాంత్ హెచ్డబ్ల్యూఓలు సోనీ,రమ పలువురు బారాస నాయకులు పలు గ్రామాల సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో ప్రవేశాలకు ఆన్లైన్ లో దరఖాస్తుల ఆహ్వానం...

## జనవరి 21 వరకు గడువు....

## ప్రిన్సిపాల్ సవిత

**కొండపాక మేజర్ న్యూస్....**



గురుకులాల్లో 2026 -27 విద్యా సంవత్సరానికి గాను 5 నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం ఆన్లైన్ లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు, జగదేవ్ పూర్ (కొండపాక) సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సవిత తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ ప్రవేశాలకు ఆన్లైన్ లో దరఖాస్తులను ఈ నెల 11 నుంచే ప్రారంభించడం జరిగిందన్నారు. వచ్చే ఏడాది జనవరి 21వ తేదీ వరకు దరఖాస్తులకు గడువు ఉందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకుల పాఠశాలల్లో 5 నుంచి 9వ తరగతి వరకు ప్రవేశాలు కల్పిస్తున్నారని తెలిపారు. 5వ తరగతికి నూతన విద్యార్థులు, ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయనున్నారని, జిల్లా బాల బాలికలకు చెందిన టీజీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఇ ఐ ఎస్, టీజీ టి డబ్ల్యూ ఆర్ ఇ ఐ ఎస్, టీజీ ఎం జెపి డబ్ల్యూ ఆర్ ఆర్ ఇ ఐ ఎస్, టీజీ డబ్ల్యూ ఆర్ ఇ ఐ ఎస్ పాఠశాలల్లో ప్రవేశాలు పొందవచ్చని అన్నారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆన్లైన్లోనే దరఖాస్తు..

ప్రవేశాలు పొందాలంటే ప్రస్తుతం చదువుతున్న బోనా ఫైడ్, ఆధార్ కార్డు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరని, విద్యార్థులు కావాల్సిన తరగతిని ఎంపిక చేసి ప్రవేశ పరీక్షకు దరఖాస్తు రుసుం రూ100 చెల్లించాలని తెలిపారు.

అనంతరం ఆధార్, పుట్టిన తేదీ వివరాలతో ఆన్లైన్ లో లేదా మీ-సేవ కేంద్రాల్లో దర ఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు. ఒక్కో దరఖాస్తుకు ఒక్కో సెల్ ఫోన్ నంబరు మాత్రమే పనిచేస్తుందని, ఒకే ఇంట్లో ఇద్దరు విద్యార్థులకు దరఖాస్తు చేయాల్సి వస్తే వేర్వేరు ఫోన్ నంబర్లు తప్పనిసరి అని అన్నారు. ప్రవేశ పరీక్ష ఎంపిక చేసుకున్న పాఠశాలలో 2026 ఫిబ్రవరి 22 ఉంటుందని వివరించారు. ఒక విద్యార్థికి బదులు మరొకరి ఫొటో, ఇతర వివరాలను సమర్పిస్తే చట్టప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతోందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రహదారిపై వడ్ల సంచులు పెట్టి వ్యక్తి మరణానికి కారణమైన వ్యక్తి అరెస్ట్.....

**దుబ్బాక మేజర్ న్యూస్...**



రహదారిపై నిర్లక్ష్యంగా వడ్ల సంచులు నిలిపి ఉంచడంతో వాటిని ఢీకొన్న వ్యక్తి మరణానికి కారణమైన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు దుబ్బాక సీఐ పాలెపు శ్రీనివాస్ తెలిపారు. శనివారం బొంపల్లి పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని కేసు వివరాలు తెలియజేశారు. ఈనెల 12వ తేదీన అక్బర్పేట- భూంపల్లి మండలం కాజీపూర్ గ్రామానికి చెందిన మటన్ దుకాణాన్ని నిర్వహించే గజబింకార్ ఈశ్వర్ లాల్(48) తన గ్రామం నుంచి రాత్రి తొమ్మిదిన్నరకు అక్బర్పేటకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా బొంపల్లి పీహెచ్సీ సమీపంలో రహదారిపై నలుపు రంగు ప్లాస్టిక్ కవర్లతో కప్పబడిన వడ్ల సంచులను ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో మృతుడి భార్య అరుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రహదారిపై నిర్లక్ష్యంగా వడ్ల సంచులను ఉంచి ఒక వ్యక్తి మరణానికి కారణమైన కాపర్ల మైసయ్య అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి శనివారం రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో భూంపల్లి ఎస్సై వడ్లకొండ హరీష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ నూతన చట్టం కాఫీలు దహనం.



**దుబ్బాక మేజర్ న్యూస్...**

దుబ్బాక మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నూతన గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2025 కాపీలను దహనం చేశారు. అనంతరం సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.భాస్కర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ 2005 చట్టాన్ని రద్దు చేసి దాని స్థానంలో కేంద్రంలో అధికారం ఉన్న బిజెపి ప్రభుత్వం గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవితా మిషన్ (వి బి జి అర్ ఏ ఎం జి) చట్టాన్ని తేవడాన్నీ తీవ్రంగా వ్యతిరేకించారు.గతంలో అమలైన 2005 ఉపాధి చట్టానికి ఇప్పటి బిల్లులకు చాలా తేడాలు ఉన్నాయని నూతన చట్టం వలన గ్రామీణ స్థాయిలో ప్రజలను ఆకలితో చంపే కుట్రగా ఉన్నదని విమర్శించారు.ఇప్పటివరకు ఉపాధి హామీ పథకంలో కేంద్రం వాటా 90% నిధులు రాష్ట్రాల వాటా 10 శాతం నిధులు ఉండేవని దీనినీ కేంద్రం వాటా 60శాతానికి తగ్గించి రాష్ట్రాల వాటా 40 శాతానికి పెంచడం వలన ఉపాధి హామీ పథకాన్ని మోసం చేసే కుట్రలో భాగమే తప్ప మరోటి కాదని విమర్శించారు.ఈ నూతన చట్టంలో ఉన్న నిబంధనల ప్రకారం పేదలను మరింత పేదరికంలో పడేసే విధానాలే తప్ప గ్రామీణ స్థాయి పేదరికం నిర్మూలించేదిగా లేదని విమర్శించారు.2005 చట్టం వలన గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఒక్కరికీ ఏడాది కాలంలో కనీసం వంద రోజులు పని తగ్గకుండా ఉపాధిని గ్యారెంటీ చేసిందని తెలిపారు. ఉపాధి పని అడిగిన ప్రతి ఒక్కరికి బడ్జెట్ పరిమితులు లేకుండా పని కల్పించాలని పాత పథకానికి డిమాండ్ ను బట్టి బడ్జెట్ కేటాంపులు జరిగేవి కానీ నూతన చట్టం వలన బడ్జెట్ కేటాయింపులకు తగ్గట్టుగా పని కల్పించే విధానం తీసుకురావడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు. పని కల్పించాలని అడిగిన 15 రోజులలో పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి ఇవ్వాలని మరియు ప్రధానంగా రైతుల పొలాలకు రహదారులు అభివృద్ధి చేయడం చెరువుల పూడికతీత ఎస్సి,ఎస్టీ,బీసీ లాంటి సామాజిక తరగతుల భూములు కాలనీలా అభివృద్ధి ఇండ్ల నిర్మాణం లాంటి వాటికోసం ప్రాధాన్యతలు ఉండేవని కానీ నూతన చట్టంలో వీటన్నిటిని తొలగించడం జరిగిందని విమర్శించారు.గతంలో యూపీఏ ప్రభుత్వంలో పథకం అమలు కోసం బడ్జెట్లో 4 శాతం నిధులు కేటాయింపులు చేస్తే 2014 తర్వాత కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ నాటి నుండి బడ్జెట్ క్రమక్రమంగా నిధులు తగ్గిస్తూ ఈ సంవత్సరం 1.37శాతం మాత్రమే కేటాయింపులు చేసిందని విమర్శించారు.దీనివలన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలు చేస్తుందని విమర్శించారు.గతంలో ఎన్ ఆర్ ఈ జీ ఎస్ పనుల ప్రణాళికలు గ్రామసభల ద్వారా మాత్రమే జరిగేవని కానీ కొత్త బిల్లులో నేషనల్ రూరల్ ఇన్ ఫ్రా స్ట్రక్షర్ స్టాక్ పేరుతో పనులను కేంద్రమే నిర్ణయిస్తుందని విమర్శించారు.2005 చట్టానికి విరుద్ధంగా ఇప్పటికే ఆధార్ తో అనుసంధానం చేసి కోటి జాబ్ కార్డులను ఏడు కోట్ల మంది లబ్ధిదారులను రద్దు చేశారని విమర్శించారు.2005 చట్టంలో రాష్ట్రాలు,గ్రామాలుగా పేర్కొన్న అన్నిచోట్ల ఉపాధి పనులు అమలు చేయాలని దీనికి విరుద్ధంగా నూతన బిల్లులో కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిన గ్రామాల్లో మాత్రమే ఉపాధి ఉంటుందని ఇది పూర్తిగా ప్రజాస్వామిక ఆధిపత్య ధోరణి తప్ప మరొకటి కాదని విమర్శించారు. ఆర్ ఎస్ ఎస్ బిజెపి మొదటి నుండి ఉపాధి హామీ పథకానికి వ్యతిరేకమనీ విమర్శించారు. ఉపాధి వల్ల లబ్ధి పొందే సామాజిక తరగతులను మరింత పేదలుగా చేయడమే బిజెపి కుట్ర అని విమర్శించారు. గ్రామీణ ప్రాంతంలో ధనిక వర్గాన్ని సంతృప్తి పరచడం కొరకు పేదలను మోసం చేస్తూ నూతన వెట్టిచాకిరీగా మార్చడం కొరకు ఈ కొత్త ఉపాధి హామీ చట్టం తీసుకొచ్చారని మండిపడ్డారు.వ్యవసాయ కార్మికులు కార్మికులు పేదరైతులు కౌలు రైతులు వృత్తిదారులు ఐక్యంగా ఈ నూతన ఉపాధి చట్టం బిల్లుకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్ సాదిక్ లక్ష్మినర్సయ్య సాజిద్, ఏం డి బాసిత్ నాగరాజు సుధాకర్ మాడవైన రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకు బి.జె.పి కుట్ర



ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం రద్దు చేసేందుకు కుట్రలు పన్నుతు%శీ%దని,ఆ కుట్రలను తిప్పికొట్టేందుకు సిపిఎం పోరాడుతుందని,ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కమిటి సభ్యులు కొంగరి వెంకట్ మావో అన్నారు,ఈరోజు సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన వి బి జి రాంజీ పేరుతో ఉపాధి హామీ పథకం పత్రాలను పాత బస్టాండ్ వద్ద దహనం చేశారు, ఈ సందర్భంగా వెంకట్ మావో మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం సవరణలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని అన్నారు, ఈ చట్టాన్ని తిరిగి పునరుద్ధరించే వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న కుట్రలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం కుట్రలు చేస్తుందని ఈ కుట్రలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు, వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గారు అండ్ అజివిక మిషన్ ( విబి– జి రాం జీ) అనే పేరుతో ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని అన్నారు, రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా పని హక్కుగా ఉన్న పాత చట్టాన్ని మార్చి ఇది ఒక సాధారణ పథకంగా అమలు చేయనున్నారని తెలిపారు, సాధారణ పథకంగా దీనిని మారిస్తే ఈ పథకం కొనసాగవచ్చు లేదా రద్దు చేయవచ్చు అని అన్నారు, ఇప్పటివరకు వ్యవసాయ కార్మికుల డిమాండ్ ను బట్టి ఉపాధి కల్పించే విధానాన్ని మార్చేసి అవసరాన్ని( సప్లై ని బట్టి పనులు పెట్టడం) అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వేదం చేయడమేనని విమర్శించారు, కొత్త పథకంలో పని దినాలు 100 నుండి 125 రోజులకు పించనున్నట్లు చెప్పడం ప్రజలను మభ్య పెట్టెందుకని అన్నారు. ఎం జి ఎస్ ఆర్ ఈజీఎస్ లో ఉన్న ఈ పథకం పేరును మార్చడం మహాత్ముడిని అవమానపర్చడమేనని అన్నారు, ఉపాధి హామీ పథకం అమలులో కీలకమైన రాష్ట్రాల భాగస్వామ్యం కొత్త బిల్లు వల్ల నామమాత్రంగా మారుతుందన్నారు, అంతేకాకుండా మరోవైపు 10 నుండి 40 శాతానికి రాష్ట్రాలపై భారం పెంచారని వివరించారు,ఈ పథకం అమలుకు ఇప్పటివరకు కేంద్రం ఇస్తున్న 90 శాతం నిధులను 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై వేల కోట్ల రూపాయల భారాలను మోపుతుందన్నారు, ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు పోరాటాలు చేపడతామని ఆయన హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బండకింది అరుణ్, అముదాలనర్సిరెడ్డి, పోలోజు శ్రీహరి,ఇప్పకాయల శోభ, తుప్పతి రాజు, నంగి మైస్సయ్య, గుండ్ర రవీందర్, యాడారం బ్రహ్మయ్య, కత్తుల నర్సింహారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 22 న ప్రజావాణి రద్దు......

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ .....**

ఈనెల 22 న కలెక్టరేట్లో నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిర్వహించడం లేదని జిల్లా కలెక్టర్ హైమావతి శనివారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. 22 న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంను తాత్కాలికంగా రద్దు చేసినందున జిల్లా ప్రజలు గమనించి ప్రజావాణి కార్యక్రమం కోసం కలెక్టరేట్ కు రాకూడదని ఆ తర్వాత నుండి యధాతధిగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన కాంగ్రెస్ నాయకులను పార్టీ బహిష్కరణ

**చేర్యాల మేజర్ న్యూస్ .....**

చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో 3 వ విడత పంచాయతీ ఎన్నికలలో ఇతర పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతూ కాంగ్రెస్ పార్టీ విధి విధానాలకు పార్టీ నియమాలకు వ్యతిరేకంగా ప్రవవర్తించినందుకు గ్రామ%శీ%లో తుప్పుడు నర్సయ్య , జిల్లా వెంకటేష్ గుప్త , ఇద్దరిని చేర్యాల మండల అధ్యక్షులు కొమ్మురవి , మండల బ్లాక్ అధ్యక్షులు మంజ మల్లేశం పోతిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసి వారిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సమావేశం లో అధ్యక్షులు కోట వెంకట స్వామి, గ్రామ సెక్రటరీ రాంతిరుపతి, ఉప అధ్యక్షులు కొక్కొండ కిష్టయ్య, చెల్కలా కమలాకర్ రెడ్డి,కత్తుల ప్రభాకర్ రెడ్డి, పెంబర్ల యాదగిరి, గుడిసె నర్సయ్య, %ఎం% వహిద్, లింగంపల్లి గౌరయ్య, కోక్కండ రాములు,బోకూరి యాదిరెడ్డి, మాజీ %వీూజ% పోరెడ్డి వెంకటేశం,పోలోజు ఆనందం, ఎర్రమైన కనకయ్య, జింకల మోహన్, పెద్దవుట్ల మహేందర్ రెడ్డి,సోషల్ మీడియా పర్శరామ్, యూత్ అధ్యక్షులు సురేష్ కుమార్. , లింగంపల్లి సురేందర్, గడ్డం రాజు గౌడ్, కొక్కొండ నరేష్, మరికొండ నరేష్, ల్యగల సందీప్, బెస్త హరి, గ్రామ శాఖ కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ ఫెస్టివెల్.....

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్...**



విద్యార్థులకు పోషక విలువలతో కూడి ఆహారాన్ని అందించాలని ఎంఈఓ బచ్చల సత్తయ్య అన్నారు.కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కూరేల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంఈఓ బచ్చల సత్తయ్య పాల్గొన్నారు. విద్యార్థులు ఇంటి వద్ద తయారుచేసి తీసుకువచ్చిన వివిధ ఆహార పదార్థాలను ఫుడ్ ఫెస్టివెల్లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని కూరగాయలు ఆకుకూరలు పండ్లు ఇంటి వద్ద తయారు చేసిన వంటకాలను విద్యార్థులకు అందించాలన్నారు. జింక్ ఫుడ్ కు పిల్లలను దూరంగా పెట్టాలని తల్లిదండ్రులకు సూచించారు. ఉత్తమ ఆహార పదార్థాలు తయారుచేసిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కూరెల్లి శ్రీనివాసరెడ్డి సిఆర్పి సంతోష్ ఉపాధ్యాయులు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు

## రెడ్డి సంఘం అధ్యక్షునిగా ....తోట భూపాల్ రెడ్డి...

**మిరుదొడ్డి, మేజర్ న్యూస్......**

మిరుదొడ్డి గ్రామ రెడ్డి సంఘం నూతన అధ్యక్షునిగా తోట భూపాల్ రెడ్డి నీ, ఉపాధ్యక్షునిగా గంజి నరసింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఉప్పల సంజీవ రెడ్డి, సహాయ కార్యదర్శిగా నంద్యాల వెంకట్ రెడ్డి, కోశాధికారిగా సత్తు రాజిరెడ్డి నీ, గౌరవ సలహాదారులుగా తోట అంజిరెడ్డి, తోట దుర్గా రెడ్డి, సత్తు మహిపాల్ రెడ్డి, తోట వెంకట్ రెడ్డి, నంద్యాల వెంకట్ రెడ్డి,తోకల శ్రీనివాస్ రెడ్డి ,వలకొండ సంజీవరెడ్డి నీ శనివారం రోజున స్థానిక మహంకాళి దేవాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ నమ్మకంతో బాధ్యతను అప్పగించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో సత్తు బాల్ రెడ్డి,తోట గురువారెడ్డి, ఉప్పల దయాకర్ రెడ్డి,కొమ్మెర కొండల్ రెడ్డి లింగాల సదానంద రెడ్డి, లింగాల నర్సింహ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 22న అరబిందో ఫార్మా లిమిటెడ్ యూనిట్ వన్‌లో మాక్ డ్రిల్







## ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి...**

పరిశ్రమలలో అగ్ని ప్రమాదాలు సంభవించిన సమయంలో చేపట్టాల్సిన తక్షణ చర్యలపై అవగాహనతో పాటు సన్నద్ధతను మరింత పెంపొందించేందుకు జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్డీఆర్ఎఫ్) సహకారంతో ఈనెల 22న జిల్లాలో ప్రయోగాత్మకంగా నిర్వహించనున్న మాక్ డ్రిల్‌కు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లపై శనివారం సంబంధిత శాఖల అధికారులు, అరబిందో ఫార్మా లిమిటెడ్ యూనిట్%-%వన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాక్ డ్రిల్ ప్రిపేర్డ్నెస్ ప్రణాళిక, ఆయా శాఖల బాధ్యతలు, అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే చేపట్టాల్సిన తక్షణ చర్యలు, సమన్వయం, సమాచార వ్యవస్థ, అత్యవసర సేవల నిర్వహణ వంటి అంశాలపై చర్చించారు. ఈ మాక్ డ్రిల్‌ను ఈనెల 22న హత్నూర మండలం బోరపట్ల గ్రామంలో గల అరబిందో ఫార్మా లిమిటెడ్, యూనిట్%-%వన్ లో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. పరిశ్రమల్లో సంభవించే అగ్ని ప్రమాదాల సమయంలో ఎలా స్పందించాలి, ప్రాణనష్టం తగ్గించేందుకు ఏ చర్యలు తీసుకోవాలి, వివిధ శాఖల మధ్య సమన్వయం ఎలా ఉండాలి అనే అంశాలపై ఈ మాక్ డ్రిల్ ద్వారా ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. మాక్ డ్రిల్‌ను పకడ్బందీగా, విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అన్ని శాఖల అధికారులు పూర్తి స్థాయిలో ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉండాలని, అలాగే మాక్ డ్రిల్ నిర్వహణకు అరబిందో ఫార్మా లిమిటెడ్ యాజమాన్యం సహకరించాలని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి నాగేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక, రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖ తదితర శాఖల అధికారులు, అరబిందో ఫార్మా లిమిటెడ్ యూనిట్ వన్ ప్రతినిధులు పాల్గొన్నారు

## టిఆర్ఎస్ సర్పంచ్‌లకు సత్కారం

**కొండాపూర్ మేజర్ న్యూస్**



స్థానిక సంస్థల సర్పంచుల ఎన్నికల్లో టిఆర్ఎస్ బలపరిచిన గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లకు మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌లు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాల తర్వాత మళ్లీ మన ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అప్పటివరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పార్టీ తరఫున పూర్తి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గ్రామాలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రజలకు మరింత చేరువై అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలు నమ్మి ఓటు వేసినందుకు వారి ఆశలకు అనుగుణంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ మండలానికి చెందిన టిఆర్ఎస్ సర్పంచులు, సీనియర్ నాయకులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి....**



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత కలెక్టరేట్ సముదా యంలోని గ్రీవెన్స్ హాల్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 22వ తేదీ (సోమవారం) నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని , ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపా

# క్లెయిమ్ చేయని డబ్బు ఖాతాదారులకే

## ఉద్గమ్ వెబ్‌సైట్ ద్వారా క్లెయిమ్ వివరాలు తెలుసుకోవచ్చు పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్.

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....**

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాల మేరకు క్లెయిమ్ చేయని ఆర్థిక ఆస్తులను నిజమైన ఖాతాదారులకు అందించడమే లక్ష్యంగా మీ డబ్బు %-% మీ హక్కు అనే ప్రత్యేక జాతీయ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. ఈ కార్యక్రమాన్ని శనివారం సంగారెడ్డి కలెక్టరేట్‌లో సమావేశమందిరంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ మాధురి, బ్యాంక్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేయని డిపాజిట్లు, దీర్ఘకాలంగా చెల్లింపులు లేని నగదు వంటి ఆర్థిక ఆస్తులను చివరి ఖాతాదారుల వరకు పూర్తిగా చెల్లించాల్సిన బాధ్యత సంబంధిత సంస్థలదేనని స్పష్టం చేశారు. ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బు వారికి చెందాల్సిందేనని, జిల్లాలోని 17 బ్యాంకుల్లో మొత్తం 23,61,23 ఖాతాలకు సంబంధించిన రూ. 51.07 కోట్ల విలువైన క్లెయిమ్ చేయని ఆస్తులు ఉన్నాయని, అక్టోబర్ మాసం నుంచి ఇప్పటివరకు సుమారు రూ. 2 కోట్లను ఖాతాదారులకు చెల్లించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని 2025 అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు మూడు నెలల పాటు కొనసాగుతుందని పేర్కొన్నారు క్లెయిమ్ చేయని పొదుపు డిపాజిట్లు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా పాలసీలు తదితర ఆర్థిక ఆస్తులపై ప్రజలకుఅ వగాహన కల్పించి, వాటిని సులభంగా క్లెయిమ్ చేసుకునే అవకాశాన్ని కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని సంగారెడ్డి జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ నర్సింగ్ రావు తెలిపారు. బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేయని డిపాజిట్ల వివరాలను ఆర్‌బిఐ నిర్వహిస్తున్న "ఉద్గమ్" వెబ్‌సైట్ (https://udgam.rbi.org.in) ద్వారా తెలుసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలోఆర్బిఐ ఏజీఎం,ఎం జెడ్ రెహమాన్ , ఎండి సిసిబి సీఈవో ఎం శ్రీనివాస్, యు బి ఐ ఏజీఎం బి శ్రీనివాస్, వివిధ బ్యాంకుల సిబ్బంది, వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిభ పరీక్షలు విద్యార్ధులకు అవగాహన పెంచుతాయి

**మేజర్ న్యూస్, నంగునూరు:-**



ప్రతిభా పరీక్షలు విద్యార్థులలో పరీక్షల పట్ల భయాన్ని తొలగించి పోటీ పరీక్షల పట్ల అవగాహనను పెంచుతాయని నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి అన్నారు. సిద్దిపేట %జ%జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్ష నిర్వహించారు. తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పరీక్షలో విజేతలకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలను అందించారు. మగ్దుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి, అంక్షాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెంటపర్తి నాగార్జున రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తరచూ ప్రతిభా పరీక్షలను రాయడం ద్వారా తమ ప్రతిభను మెరుగు పరుచుకునే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులు గణిత పరీక్షలను రాసేటప్పుడు సమస్యలను సాధించే క్రమంలో వేగంతో పాటు ఖచ్చితత్వాన్ని పాటించాలని చెప్పారు. మగ్దుంపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిభా పరీక్షల్లో చేసే పొరపాట్లను సరిదిద్దుకుంటూ ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు. పోటీ ప్రపంచంలో రాణించేందుకు విద్యార్థులు తమ అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. అంక్షాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెంటపర్తి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ విజ్ఞానాన్ని మెరుగుపరచుకుంటేనే రాణిస్తారని చెప్పారు. ఈ ప్రతిభా పరీక్షలో సిహెచ్ అనూష(నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల), ఎన్.ప్రణవి, ఎన్. ఆకాంక్ష (నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల) వరుసగా మొదటి మూడు స్థానాలను దక్కించుకున్నారు. అక్షయ (నంగునూరు), గాయత్రి (కేజీబీవీ నర్మెట), బండారి అభిలాష్(మగ్దుంపూర్), శ్రీవల్లి (నంగునూరు) ప్రోత్సాహక బహుమతులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గణిత ఫోరం నంగునూరు మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ, రాజు, కత్తుల లక్ష్మారెడ్డి, జీడిపల్లి సురేందర్ రెడ్డి, దుద్దెడ పరశురాములు, దీకొండ గోవర్ధన్, అశోక్, దత్తాద్రి, బాలాంజనేయులు,అహ్మద్, వంశీకృష్ణ, ఉమామహేశ్వరి, రమణారెడ్డి, రాకేశ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మగ్దుంపూర్, అంక్షాపూర్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దాసరి సుధాకర్ పెంటపర్తి నాగార్జున రెడ్డి ప్రతిభా పరీక్ష ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు

# ఈనెల 22 నుండి లలిత పరమేశ్వరి దేవాలయంలో ఆయత చండీయాగం మహొత్సవానికి భారీ ఏర్పాట్లు

**తూప్రాన్ మేజర్ న్యూస్**





ఈనెల 22 నుండి 26వ తేదీ వరకు తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపూర్ శివారులో గల లలితా పరమేశ్వరి దేవాలయం వద్ద సహస్ర యాగ భూషణం సాహస యజ్ఞ స్వరాటు స్వరాటు సహస్ర చండీయాగ శిరోమణి స్వర్ణ కంకణ గండ పెండిర సత్కార గ్రహీత శ్రీ లలితా పరమేశ్వరి దేవాలయ వ్యవస్థాపకులు సోమయాజుల రవీంద్ర శర్మ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీ నుండి 26వ తేదీ వరకు తేదీ వరకు శ్రీ లక్ష్మీ గణపతి రుద్ర సహకార పూర్వక ఆయత చండీయాగ మహొత్సవం నిర్వహించనున్నట్లు దేవీ ఉపాసకులు సహస్రాధిక చండీయాగ నివాళులు దళిత సేవా సమితి వ్యవస్థాపకులు సోమయాజుల రవీంద్ర శర్మ తెలిపారు 108 హొమగుండం లతో హొమం నిర్వహించనున్నట్లు తెలిపారు 22న 22న మంగళ తురవము విఘ్నేశ్వర పూజ అఖండ దీపారాధన కలిసే స్థాపన అగ్నిమదినం కుండ స్థాపన ఏకాదశి రుద్రాభిషేకం స్థాపిత దేవతహమనం శ్రీ లక్ష్మీ రుద్ర చండీ రుద్ర యాగములు స్థాపిత జీవిత హవనం చండీ హొమం ప్రదోష పూజ రాజోపచారములు మంగళహారతులు మంత్రపుష్పము తీర్థ ప్రసాదం వినియోగం ఇరుముడి 24 25 26 తేదీలలో హొమం నిర్వహించనున్నట్లు తెలిపారు .సమస్త మానవాళికి అన్ని విధములైన శ్రేయస్సులు కలగాలని ఆకాంక్షిస్తూ "కలౌ చండీ వినాయకౌ"అని శాస్త్ర వచనం అంటే కలియుగంలో పిలిచిన వెంటనే పలికేదైవాలైన అమ్మవారిని, గణపతిని పూజించడం శ్రేష్టం అని ప్రశస్తి.అలాంటి సర్వ శ్రేష్టమైన చండీ యాగం చేయించుకోవడం చాలా గొప్ప విషయం.అలాంటి చండీయాగాలను లోక కల్యాణం కోసం 30 సంవత్సరాలుగా నిరాఘాటంగా నిర్వహించి శతచండీ, సహస్ర చండీ యాగాలు నిర్వహించి,1300 చండీయాగాలు పూర్తి చేసి ఇప్పుడు అనితరసాధ్యమైన, అత్యంత శక్తివంతమై, ప్రభావవంతమై,కోరిన కోర్కెలు తీర్చే, అన్ని సమస్యలకూ పరిష్కారం చూపేదై,సర్వగ్రహ,శత్రు,రోగ,భయ పీడా పరిహారము చూపేదైన అయుత చండీమహాయాగాన్ని డిసెంబర్ 22 నుంచి 26 వరకు వెంకటాపురం(తూప్రాన్)లోకొలువైన తపోశక్తితో నిర్మించిన పవిత్ర సిద్ధ క్షేత్రం లలితా పరమేశ్వరీ దేవీ ఆలయంలో నిర్వహించ నున్నట్టన్నట్లు తెలిపారు అయుతచండీమహాయాగం(అయుతము అంటే పదివేలు) లో పాల్గొంటే పదివేల (10,000) చండీయాగాలు నిర్వహించిన ఫలితం వస్తుంది.ఇందులో నిర్ణీత సంఖ్యలో భక్తులకు అవకాశం కల్పించాలని సంకల్పము కావున మీరు సహకారమందించి ఈ సత్రతు నిర్వహణకు సహాయ సహకారాలందించి పదివేల చండీ యాగాలు చేసిన ఫలితాన్ని పొంది అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# రాంపేట సహకార సంఘం పిఐసి ఛైర్మన్ గా సాయిలు..

**రామాయంపేట మేజర్ న్యూస్**



రామాయంపేట సహకార సంఘం పిఐసి ఛైర్మన్ గా సాయిలు,అసిటెంట్ రిజిస్టర్ మెదక్ చార్జ్ తీసుకున్నారు. ప్రభుత్వం ఉత్తర్వులు ప్రకారం ఇప్పటి వరకు వున్న పాలకవర్గాలను రద్దు చేసి ప్రభుత్వం పిఐసి లను నియమించింది. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ సంఘం పరిధిలోని రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు. సంఘం ను అభివృది పదంలో తీసుకెళ్లుతానని బాదే చెంద్రం గారి సహాయం తో సంఘం అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో సంఘం తాజా మాజీ ఛైర్మన్ బాదే చెంద్రం సీఈఓ పుట్టి నర్సింలు ఏడిఏ రాజ్ నారాయణ గారు సంఘం సిబ్బంది శ్రీను కొండల్ రమేష్ నరేష్ జ్యోతి నాగేంద్ర పాల్గొన్నారు

# పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం

**మేజర్ న్యూస్, నంగునూరు:-**



నంగునూరు మండలం రాజగోపాల్ పేటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం సిద్దిపేటకు చెందిన శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల వారి ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు .ఈ వైద్య శిబిరంలో దాదాపు 300 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన సూచనలు సలహాలు చేసి ఉచితంగా వారికి కావలసినట్టు వంటి మందులు అందించారు. ప్రభుత్వ కళాశాలలో నిర్వహించినందుకు గాను కళాశాల ప్రిన్సిపల్ గోవర్ధన్ వైద్య బృందానికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ నాయక్, డాక్టర్ అరవింద్, కళాశాల ప్రిన్సిపల్ కళాశాల అధ్యాపక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి అనునిత్యం శ్రమిస్తా..

**తూప్రాన్ మేజర్ న్యూస్**



తూప్రాన్ మండలం సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుని ఎన్నికైనందుకు గ్రామ సర్పంచులకు ధన్యవాదాలు తెలిపారు, అలాగే మండలంతో పాటు ఇస్లాంపూర్ గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం పనిచేస్తానని గెలిపించినందుకు .గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికల్లో అభివృద్ధి,పారదర్శక పాలనతో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలులో పరదర్శకంగా వ్యవహారిస్తానని ఈ విజయం తన వ్యక్తిగత గెలుపు కాదని, గ్రామ ప్రజల విశ్వాసానికి ప్రతీక మాత్రమేనని గ్రామ ప్రజల విశ్వాసానికి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. సమస్యల పరిష్కారానికి అందరి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ ఎన్నికలలో నాకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్క ఓటర్ మహాశయులకు కృతజ్ఞతలు తెలిపారు.

# విపత్తుల పై ప్రజలకు అవగాహన కల్పించాలి

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.....**

ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్తుల సమయంలో ప్రాణ నష్టాలను నివారించవచ్చునని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. శనివారం, అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ప్రకృతి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమ నిర్వహణ, వైపరీత్యాల నివారణ నిర్వహణ చర్యలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ,,,జిల్లాలోని హవేలీ ఘనపూర్ మండలం దూప్ సింగ్ తండాలో ఈ నెల 22 న విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహించాలనీ అధికారులను ఆదేశించారు.ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్కర సమయాల్లో ప్రాణ నష్టాలు నిర్వహించడంతో పాటు, ఆస్తి నష్టాలు తగ్గించగలుతామని చెప్పారు.

వర్షపాతం, ప్రాజెక్టుల నీటిమట్టం, నీరు విడుదల, వంతెనలు, రోడ్ల స్థితి వంటి అంశాల పై పూర్తి సమాచారం ప్రజలకు చేరవేయాలని చెప్పారు.పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు అనేవి వైపరీత్యాల సమయంలో అత్యంత కీలకమని అన్నారు. జిల్లాలో ఎస్డిఆర్ఎఫ్ బృందాలు, ఎన్డిఆర్ఎఫ్ బృందాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఎల్లయ్య,డిఆర్ఓ భుజంగరావు ఆర్డీవో రమాదేవి , జిల్లా ఫైర్ ఆఫీసర్ వేణు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

